పన్ను వసూళ్లకు ప్రత్యేక బృందాలు

- నీలగిరి మున్సిపాలిటీలో వంద శాతం వసూళ్ల టార్గెట్
- 40 మంది ఉద్యోగులు, 8 మంది పర్యవేక్షకుల ఏర్పాటు
- రోజుకు రూ.కోటి 44 లక్షలకుపైగా వసూలు చేయాలని లక్ష్యం



నల్లగొండ టూటౌన్ : నీలగిరి మున్సిపాలిటీలో ఆస్తి పన్ను వసూళ్లకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మార్చి నెలాఖరులోగా వంద శాతం పన్ను వసూలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆస్తి పన్ను బకాయిలు ఉన్న వారికి నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైతే ఆస్తులు సీజ్ చేసైనా పన్ను బకాయిలు వసూలు చేయాలని సీడీఎంఏ నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ ఇటీవల సమావేశం నిర్వహించి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు ఉదయం 9 గంటల తర్వాత అందుబాటులో ఉండే అవకాశం లేనందున ప్రతిరోజు ఉదయమే కాలనీలకు వెళ్లి పన్ను వసూలు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రాంతాల వారీగా వచ్చే ఆదాయాన్ని బట్టి ఒక్కో బృందానికి టార్గెట్ విధించారు. మార్చి 31వ తేదీకి 36 రోజులే గడువు ఉన్నందున ఆలోగా వంద శాంత పన్ను వసూలు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. రెండు రోజుల కిందటే నీలగిరి పట్టణంలో 8 ప్రత్యేక బృందాలను నియమించారు.

రోజుకు రూ.1.44 కోట్ల వసూలు లక్ష్యం

ఆస్తి పన్ను వసూళ్ల కోసం ఏర్పాటు చేసిన 8 ప్రత్యేక బృందాల్లోని 40 మంది ఉద్యోగులు ఉదయం 8 గంటలకే కాలనీలకు చేరుకోవాల్సి ఉంటుంది. సంబంధిత ఉద్యోగులు ఆస్తి పన్ను వసూళ్లకు ఉదయమే వెళ్లేవిధంగా 8 మంది సూపర్‌వైజర్లు పర్యవేక్షించాలి. రోజుకు 8 బృందాలు కలిసి రూ.కోటి 44లక్షల 61వేల 833 వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బకాయి ఉన్న ప్రతి వాణిజ్య భవనాల యజమానుల నుంచి కచ్చితంగా పన్ను వసూలు చేయనున్నారు. సిబ్బంది వెళ్లినప్పుడు స్పందించకుంటే నోటీసులు జారీ చేస్తారు. అప్పటికీ డబ్బులు చెల్లించకుంటే ఆస్తులను జప్తు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా వాణిజ్య భవనాలకు సంబంధించి బకాయిలు లేకుండా కచ్చితంగా వసూలు చేయాలని సంబంధిత ప్రాంతాల సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కాగా ఆస్తి పన్ను పాత బకాయి రూ.16 కోట్లు, ప్రస్తుత సంవత్సరానికి సంబంధించి రూ.44 కోట్ల డిమాండ్ ఉంది. వీటిలో ఇప్పటి వరకు రూ.19 కోట్లు వసూలు చేశారు. మిగతా రూ.41 కోట్లను మార్చి నెలాఖరులోగా వసూలు చేయనున్నారు.

పన్ను చెల్లించాలి



ఆస్తి పన్ను, కులాయి పన్ను చెల్లించి ప్రజలు నీలగిరి పట్టణాభివృద్ధికి తోడ్పాటు నందించాలి. పన్ను వసూలుకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించి ఇల్లు, దుకాణాలకు సంబంధించిన పన్ను చెల్లించి రశీదులు పొందాలి. బకాయిలు లేకుండా వంద శాతం పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

– కేవీ రమణాచారి, మున్సిపల్ కమిషనర్

శునకాలకు సంతాన నిరోధక ఆపరేషన్లు



మాట్లాడుతున్న చైర్మన్ మందడి సైదిరెడ్డి

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణంలో శునకాలకు సంతాన నిరోధక ఆపరేషన్లు చేసి వాటి సంతాన ఉత్పత్తి పెరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి తెలిపారు. వీధి కుక్కల నివారణపై గురువారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటివరకు 8728 కుక్కలకు సంతానం కలగకుండా ఆపరేషన్లు చేశారని తెలిపారు. కుక్కలతో పట్టణ ప్రజలు భయాందోళనకు గురి కావొద్దని, మొబైల్ యాప్ కూడా ఏర్పాటు చేశామని, కుక్కలు, పందుల సమస్య ఉంటే ఫొటో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తే మున్సిపల్ సిబ్బంది వచ్చి సమస్యను పరిష్కరిస్తారన్నారు. మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి మాట్లాడుతూ జంతు హింస లేనందున కుక్కలను ఎవరు చంపకూడదని, సంతాన ఉత్పత్తి కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీధి కుక్కలకు టీకాలు వేయిస్తున్నామని, పెంపుడు కుక్కలకు అనుమతి తీసుకోవాలని కోరారు. ప్రతి స్కూల్‌లో కుక్కల మీద అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, ఎన్జీఓల సహకారంతో ప్రజలకు కరపత్రాలు, ఫ్లెక్సీల ద్వారా అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ సుచరిత పాల్గొని కుక్క కాటు, నివారణ చర్యలు, దాని కాటు వచ్చే వ్యాధులపై వివరించారు. మున్సిపల్ ఈఈ రాములు, డీఈలు అశోక్‌కుమార్, నరసింహారెడ్డి, వెంకన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మూర్తుజాఅలీ, శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి

మర్రిగూడ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 26, 27 తేదీల్లో మండల కేంద్రంలో చేపట్టే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలో కొట్టం యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మైల సత్తయ్య, ఉప్పునూతల వెంకటయ్య, పెరుమాండ్ల మంజుల పాల్గొన్నారు.

క్లుప్తంగా

‘దళితులపై వివక్ష చూపుతున్న కేసీఆర్’

నల్లగొండ టౌన్ : దివంగత ఎమ్మెల్యే సాయన్న అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించకుండా అవమానపరిచి దళితుల పట్ల సీఎం కేసీఆర్ వివక్ష చూపుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పాశం నరేష్‌రెడ్డి ఆరోపించారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈమావేశంలో మహేష్, తిరుమలయ్య పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చండూరు : చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామానికి చెందిన ఖాసీం ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. అతడి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.57,000 విలువ గల చెక్కును మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హైదరాబాద్‌లో అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్కూరి సత్తయ్య, సుజావుద్దీన్, భిక్షం, రామలింగయ్య, సురేష్, ముత్యాలు, సైదులు, శంకరయ్య. నరేష్ తదితరులు ఉన్నారు.

మర్రిగూడ : మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన మునికుమార్ అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. అతడి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.45వేల విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును గురువారం బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు చెరుకు లింగం గౌడ్ గురువారం అందజేశారు.

సంత్ గాడ్గే బాబాకు నివాళి



నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

నల్లగొండ టూటౌన్ : స్వచ్ఛభారత్ సృష్టికర్త సంత్ గాడ్గే బాబా జయంతి ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ డిమాండ్ చేశారు. సంత్ గాడ్గే బాబా జయంతిని రజక సంక్షేమ భవన కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పెద్ద గడియారం సెంటర్‌లోని పూలే విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రజక భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు ఆమంచి అంజయ్య, చిలుకరాజు చెన్నయ్య, వెంకటేశ్వర్లు, సతీష్, పగిళ్ల సైదులు, వెంకన్న, నగేష్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

మర్రిగూడ : గ్రామాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కుదభాక్షపల్లి గ్రామంలో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా మంజూరైన నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక నిధులు విడుదల చేస్తున్నారని అన్నారు. సర్పంచ్ ఆంబోతు సుధాకర్‌నాయక్, పంచాయతీ సెక్రటరీ దూద్య నాయక్, ఉప సర్పంచ్ మైలారపు పార్వతమ్మ గిరీష్, నాయకులు పందుల పాండుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

‘ఆయుష్మాన్ భారత్’ ను సద్వినియోగం చేసుకోవాలి

కేతేపల్లి : ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెర్కుపల్లి సర్పంచి చినబొస్క ప్రసాద్ కోరారు. గురువారం మండలంలోని చెర్కుపల్లి గ్రామంలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల పథకంలో పేర్ల నమోదు క్యాంపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు ఉన్నవారు అనారోగ్యంబారిన పడినట్లయితే ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆస్పత్రుల్లో ఏడాదికి రూ.5లక్షల వరకు ఉచితంగా వైద్యం పొందే అవకాశముందని తెలిపారు. తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఆయుష్మాన్ భారత్ పథకంలో తమ పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పిట్టల వెంకట్, బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షుడు జటంగి సైదులు, రేషన్ డీలర్ బండారి వేణు, బయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నూలు తిప్పే యంత్రాల పంపిణీ

చండూరు : చేనేత కార్మిక కుటుంబాలకు అండగా ఉంటానని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కర్నాటి విద్యాసాగర్ అన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా గట్టుప్పల మండల కేంద్రంలో చేనేత కార్మికులకు నూలు తిప్పే యంత్రాలను తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి గురువారం పంపిణీ చేసి మాట్లాడారు. జౌళిశాఖ అధికారి వెంకటేశం, సర్పంచ్ ఇడెం రోజా, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఇడం కైలాసం, వెంకటేష్ గౌడ్, కర్నాటి అబ్బయ్య, మాదగాని రమాశంకర్, చరిపల్లి రమేష్ నేత, పెదగాని రాఘవేంద్ర, అందే రాము, చరిపల్లి నగేష్, కర్నాటి రవీందర్, ఇడం లక్ష్మయ్య పాల్గొన్నారు.



యంత్రాలను పంపిణీ చేస్తున్న విద్యాసాగర్

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



కట్టంగూర్‌లో మాట్లాడుతున్న వీరెల్లి చంద్రశేఖర్

కట్టంగూర్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు వీరెల్లి చంద్రశేఖర్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ అన్నారు. గురువారం కురుమర్తి, కట్టంగూర్ గ్రామాల్లో ప్రజా గోస–బీజేపీ భరోసా కార్నర్ సమావేశంలో వారు వేర్వేరుగా పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిధులన్నీ కేంద్ర ప్రభుత్వం నుంచే వస్తున్నాయని తెలిపారు. ఈ నిధులతో గ్రామాల్లో రైతు వేదికలు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు నిర్మిస్తున్నారని అన్నారు. ప్రజలు బీజేపీకి మద్దతు తెలిపి రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నూకల సుధాకర్‌రెడ్డి, శక్తికేంద్రం ఇన్‌చార్జ్‌లు కోమటి భాస్కర్, పసుల సైదులు నాయకులు బొడ్డుపల్లి అంజిబాబు, శ్రీను,అనిల్, తండు సైదులు, సాయి, వెంకన్న ఉన్నారు.

వీఓఏలకు కనీస వేతనం అమలు చేయాలి



ధర్నా చేస్తున్న ఐకేపీ వీఓఏలు

నల్లగొండ టౌన్ : మహిళల అభ్యున్నతిలో కీలక పాత్ర పోషిస్తున్న ఐకేపీ వీఓఏలకు కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ఐకేపీ వీఓఏల ఉద్యోగుల సంఘం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ (సీఐటీయూ వీఆర్‌ఎస్‌కేవీ) ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మహిళలను ఆర్థికంగా, సామాజికంగా చైతన్య పర్చుతున్న వీఓఏలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహకం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు దోనకొండ నవీన్‌కుమార్, కప్పల లక్ష్మి, తిరుమల దుర్గయ్య, శంకర్, వెంకన్నయాదవ్, సైదాబేగం, జిల్లపల్లి మంగ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను అభివృద్ధి చేయడంలో విఫలం

కేతేపల్లి : గ్రామీణ ప్రాంత రోడ్లను అభివృద్ధి చేయడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. మండలంలోని కాసనగోడు శివారు నుంచి మూసీ గురుకుల పాఠశాల వరకు అధ్వానంగా ఉన్న మట్టిరోడ్డును గురువారం సీపీఎం నాయకుల బృందం పరిశీలించింది. అనంతరం బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల సమగ్రాభివృద్ధి కోసం ప్రజలను చైతన్యం చేసి మండల వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహిస్తామని తెలిపారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు, మండల కార్యదర్శి సీహెచ్.లూర్థుమారయ్య, కోట లింగయ్య, చెరుకు సత్తయ్య, దుర్గం నాగరాజు, యాదయ్య, నీలం మల్లయ్య పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న తరాల సురేష్

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ ఎన్జీ కళాశాల జంతు శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్షయవ్యాధి వ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు టీబీ నోడల్ ఆఫీసర్ తరాల సురేష్ జిల్లా టీబీ కో ఆర్డినేటర్ మోత్కూరు శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబీ వ్యాధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వైద్యుల సూచనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్, జంతుశాస్త్రం విభాగం ఇన్‌చార్జ్ ఎస్.శ్రీనాథ్ పటేల్, పీడీ కడారి మల్లేష్, అధ్యాపకులు గంజి భాగ్యలక్ష్మి, మహేశ్వరి, సరిత, ఎస్‌కె.గిరిబాబు, ఎం.అనిత, ఎస్.వెంకటయ్య, అమర్, సుల్తానాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విజయ గణపతి బ్రహ్మోత్సవాలు



హోమంలో పాల్గొన్న భక్తులు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని విజయ గణపతి సరస్వతీ శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి, అభయాంజనేయ స్వామి, సుబ్రమణ్యేశ్వర స్వామి వార్ల త్రయాహిక బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. రుద్రాభిషేకం, సహస్రనామ కుంకుమార్చన, రుద్ర హవణం, మహాయజ్ఞ పూర్ణాహుతి, మండప ఉద్వాసన ఆశీర్వచనము, తీర్థ ప్రసాద వితరణతోపాటు సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ చైర్మన్ పాదురు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నంద్యాల వీరబ్రహ్మానంద రెడ్డి, ఉపాధ్యక్షుడు మారయ్య, కూతురు లక్ష్మారెడ్డి, కల్లెం అనంతరెడ్డి, కరుణ, వంగాల నరేందర్‌రెడ్డి, జెల్లా శ్రీశైలం, సుధాకర్, పైల్ల మధుసూదన్‌రెడ్డి, సురిగి మారయ్య, సుబ్రహ్మణ్య శర్మ పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ ప్రారంభం

చండూరు(గట్టుప్పల) : గట్టుప్పల మండలం తేరట్‌పల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ వీరమళ్ళ శ్రీశైలం గురువారం ప్రారంభించారు. దళిత బంధు కమిటీ సభ్యుడు బరిగెల లింగయ్య, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టాటా క్యాపిటల్ హౌజింగ్ ఫైనాన్స్ బ్రాంచ్ ప్రారంభం

నల్లగొండ టౌన్ : పట్టణంలోని గడియారం సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన టాటా క్యాపిటల్ హౌజింగ్ ఫైనాన్స్ బ్రాంచ్‌ను ఆ బ్యాంకు సౌత్ ఇండియా రీజినల్ సేల్స్ మేనేజర్ అశోక్‌కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆర్థిక స్థితిగతులను బట్టి రూ.20 లక్షల నుంచి రూ.30లక్షల వరకు గృహ రుణాలు అందజేస్తామని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వెంకన్న, ఆర్‌సీఎం మూర్తి, జెడ్‌సీఎం రవి, సాహు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం

మర్రిగూడ : మండలంలోని రాంరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాస్, ఉపాధ్యాయులు బి.అంజయ్య, డి.రామకృష్ణ, జి.వెంకటరమణ, టి.రత్నకుమారి పాల్గొన్నారు.



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం



కేతేపల్లి : రాయపురంలో కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

కేతేపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు సీఎం కేసీఆర్ ప్రాధాన్యత ఇస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని ఇనుపాముల ఆవాసం రాయపురం గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్, నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కేతేపల్లి జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, సర్పంచులు జాల వెంకట్‌రెడ్డి, కట్ట శ్రవణ్, ఉప సర్పంచ్ సీహెచ్.గోపాల్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే దేశాభివృద్ధి

కట్టంగూర్ : రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ సారథ్యంలో కేంద్రంలో బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తేనే దేశాభివృద్ధి జరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని మల్లారం, కట్టంగూర్ గ్రామాలకు చెందిన పలు పార్టీల నాయకులు నార్కట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తరాల బలరాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఏడుకొండలు, సర్పంచ్‌లు దాసరి సంజయ్, వడ్డె సైదిరెడ్డి పాల్గొన్నారు. పార్టీలో చేరినవారిలో పెద్ది బాలనర్సింహ గౌడ్, ఐతగోని రాములు, ఉప సర్పంచ్ గాదగోని సుజాతమురళి, చెవుగోని లింగయ్య, పెద్ది భిక్షం, గోగు సైదులు, అంతటి రమేష్, గుండు అంజయ్య, కానుగు జానయ్య, అంతటి సతీష్, చిత్తలూరి లక్ష్మి, చంద్రమ్మ, ఆకుల కృష్ణ, గాదగోని శేఖర్ ఉన్నారు.

ప్రైవేటుకు దీటుగా విద్యార్థులు రాణించాలి



వేతనాలు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా రాణించాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. వట్టిమర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా బోధన చేస్తున్న నలుగురు ఉపాధ్యాయులు, ఆయాకు రెండు లక్షల అరవై వేల రూపాయల వేతనాలను గురువారం పాఠశాలలో ఆయన అందజేసి మాట్లాడారు. పాఠశాలలో అదనపు తరగతి గదులు, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు, డైనింగ్ హాలు, డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుకు సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు. పూజర్ల శంభయ్య, సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, హెచ్‌ఎం జానకి, నర్రా మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, కాటం వెంకటేశం, ఎస్‌ఎంసీ చైర్మన్ మేడి వీరస్వామి, రాచమల్ల శ్యాంసుందర్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద ఘటనపై దర్యాప్తు చేపట్టాలి



కాలిపోయిన గోనె సంచులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కేతేపల్లి : ఇప్పలగూడెం శివారులో గల ఎఫ్‌సీఐ గోదాంలో అగ్నిప్రమాదం జరిగి గోనె సంచులు దగ్ధమైన ఘటనపై అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ డిమాండ్ చేశారు. మండలంలోని ఇప్పలగూడెం శివారులో అగ్ని ప్రమాదం జరిగిన గోదాంను గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. అగ్ని ప్రమాదం జరిగి 24 గంటలు గడిచినా స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఘటనా స్థలాన్ని సందర్శించకపోవడం దురదృష్టకరమని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడి, మాజీ చైర్మన్ జి.రవీందర్ రెడ్డి, కె.శ్రీనివాస్‌యాదవ్, ఎస్‌కే.లతీఫ్, డి.సాయి రెడ్డి, బయ్య ముత్తయ్య, గాజుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రజాధనం వృథా

రక్షణ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గోదాములో నిల్వ ఉంచిన గోనె సంచులు దగ్ధమై కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయిందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య విమర్శించారు. మండలంలోని ఇప్పలగూడెం శివారులో అగ్నిప్రమాదం జరిగిన గోదాంను గురువారం పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రమాదంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి కారణాలను గుర్తించాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు జటంగి వెంకటనర్సయ్యయాదవ్, అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, గుండా జలందర్‌రెడ్డి, ఎస్‌కే.లతీఫ్, రాచకొండ లింగయ్య, శ్రీను, వేణు తదితరులు ఉన్నారు.

• కూలర్ల కొనుగోలు షురూ..





నల్లగొండ పట్టణంలో కూలర్లు కొనుగోలు చేస్తున్న ప్రజలు

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ధర్నా



ధర్నా చేస్తున్న పీఆర్‌పీఎస్ నాయకులు

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని వాసవి నగర్‌లో ప్రభుత్వ భూమిని ఆక్రమించినవారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి మాట్లాడుతూ వాసవినగర్‌లో పాత హైవే వెంట ఉన్న దండెకుంటలో సుమారు 700 గజాల ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకోకుంటే ఆ భూమిలో పేదలతో నివాసాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరేడు లింగయ్యయాదవ్, దుర్గం జలందర్, మాగి సైదులు, కప్పల రాకేష్, మహేశ్వరం సుధాకర్, చాగోని సైదులుగౌడ్, పెంటమళ్ల రమేష్, గ్యార శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నకిరేకల్ : మండలంలోని మర్రూరు గ్రామానికి చెందిన పుట్ట యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. యాదయ్య చందుపట్ల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో 1988–89 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివారు. యాదయ్య మరణ వార్త తెలుసుకున్న అతడి స్నేహితులు గురువారం స్నేహితుడి కుటుంబానికి రూ.12 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.వడ్డెబోయిన సైదులు, సీహెచ్ వెంకటరమణ, గజం ఆదినారాయణ పాల్గొన్నారు.

నిరుద్యోగికి చేయూత

మంగళపల్లి గ్రామంలో కందికంటి సైదులు ప్రభుత్వ ఉద్యోగం పొందేందుకు కోచింగ్ ఫీజు నిమిత్తం బీఆర్‌ఎస్ నేత బచ్చుపల్లి గంగాధర్‌రావు గురువారం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

పట్టణంలోని వీటీ కాలనీలో నివాసం ఉంటున్న దికొండ గోపాల్ దర్జీ పనిచేస్తూ ఆరు మాసాల క్రితం బతుకమ్మ పూలకోసం వెళ్లి చందుపట్ల వంతెన వద్ద ప్రమాదవశాత్తు కిందపడి రెండు కాళ్లు చేతులు విరిగి మంచానికి పరిమితమయ్యారు. దీంతో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధి నరేష్ గురువారం గోపాల్‌కు రెండు మాసాలకు సరిపడా నిత్యావసర సరుకులు, 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, గుండ్ల సైదులు, మంటిపల్లి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన అర్రూరి సర్వయ్య ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబానికి ఆ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు అండగా నిలిచారు. వారంతా కలిసి రూ.53,500 నగదును గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

చిన్నారులకు అన్నప్రాసన



అన్నప్రాసన చేస్తున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు

మర్రిగూడ : మండలంలోని బండకిందితండా అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మ, సుగుణ మాట్లాడుతూ చిన్నారులకు తల్లిదండ్రులు పౌష్టికాహారాన్ని తినిపించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగానికి ఎంపిక



ముక్కెర గౌతమ్

కట్టంగూర్ : మండలంలోని అయిటిపాముల గ్రామానికి చెందిన ముక్కెర గౌతమ్ ఇటీవల రైల్వే బోర్డు నిర్వహించిన ఎన్‌టీపీసీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ హైదరాబాదు డివిజన్ ట్రైన్ మేనేజర్‌గా ఎంపికయ్యారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన గౌతమ్ ఉద్యోగం సాధించడంపై తల్లిదండ్రులు గట్టయ్య–లక్ష్మమ్మ సంతోషం వ్యక్తం చేశారు.

డిఫెన్స్ న్యాయవాదులకు సన్మానం



న్యాయవాదులను సన్మానిస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులు

రామగిరి(నల్లగొండ) : క్రిమినల్ కేసుల్లో ఉచిత న్యాయ సహాయం అందిస్తున్న డిఫెన్స్ న్యాయ సహాయ న్యాయవాదులను న్యూలైఫ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. సంస్థ అధ్యక్షుడు మేడి హుస్సేన్ ఆధ్వర్యంలో డిఫెన్స్ న్యాయవాదులు నిమ్మల భీమార్జున్‌రెడ్డి, మిర్యాల లెనిన్‌బాబు, మామిడి ప్రమీల, టి.వి.ప్రసాద్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేడి హుస్సేన్ మాట్లాడుతూ పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు న్యాయ సహాయ న్యాయవాదులు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూలైఫ్ ఆర్గనైజేషన్ సంస్థ ప్రతినిధులు మేడి సావిత్రి, మామిడి వెంకటేశ్వర్లు, గాదె గీత, ఇంద్రవల్లి కవిత, మామిడి రమణి, నారపాక అంజి, మామిడి స్నేహ, శ్రవణ్ పాల్గొన్నారు.